క్లుప్తంగా

ప్రోత్సాహంతో చైతన్యం



విద్యార్థులకు బహుమతులు అందజేస్తున్న దృశ్యం

ఆకివీడు: విద్యార్థుల్ని నిరంతరం ప్రోత్సహిస్తుంటే వారిలో చైతన్యం పెరుగుతుందని, పోటీతత్వం అలవడుతుందని జెడ్పీ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు శ్యామ్యూల్ రాజు అన్నారు. పాఠశాలలో మట్టి వినాయక విగ్రహాలు తయారు చేసిన విద్యార్థులను అభినందించారు. అనంతరం నూరుశాతం హాజరు పొందిన ఆరుగురు విద్యార్థులకు, మట్టి గణేష్ విగ్రహాలు తయారు చేసిన విద్యార్థులకు ఉపాధ్యాయుడు వెంకటస్వామి బహుమతులు ప్రదానం చేశారు. కార్యక్రమంలో ఉపాధ్యాయుడు పురుషోత్తం పాల్గొన్నారు.

ఉపాధ్యాయ వృత్తి గౌరవప్రదమైనది

కాళ్ల: ఉద్యోగ బాధ్యతలను నిబద్ధతతో నిర్వర్తిస్తే అవార్డులు వాటంతట అవే వస్తాయని కాళ్ళ మండల విద్యాశాఖాధికారి ఎ.రవీంద్ర అన్నారు. పెద అమిరం మెయిన్ పాఠశాలలో బుధవారం ఎంఈఓ 2 కనకరాజు అధ్యక్షతన జిల్లా ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత ప్రసన్న భారతి దంపతులను సన్మానించారు. కార్యక్రమంలో రాష్ట్ర అవార్డు గ్రహీత బీఆర్ఎంకే స్వామి, మాజీ సర్పంచ్ కఠారి విశ్వనాథరాజు, ఎస్టీయూ సాయివర్మ, జిల్లా అవార్డు గ్రహీత రవికుమార్ రాజు, కపా నందం, వనజ, గ్లోరీ, రంగప్రసాద్, ప్రసన్న, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

శ్రీవారి నిత్యాన్నదాన ట్రస్టుకు రూ.లక్ష విరాళం



దాత కుటుంబానికి విరాళం బాండ్ పత్రాన్ని అందిస్తున్న ఆలయ సీనియర్ అసిస్టెంట్ శ్రీను

ద్వారకాతిరుమల: శ్రీవారి నిత్యాన్నదాన ట్రస్టుకు ఒక భక్తుడి కుటుంబం బుధవారం రూ.లక్ష విరాళంగా అందజేసింది. భీమవరానికి చెందిన కరిచర్ల లక్ష్మీదుర్గ పవన్‌కుమార్, సందీప్ కుమార్ ముందుగా స్వామి, అమ్మవార్లను దర్శించారు. అనంతరం ఈ విరాళాన్ని ఆలయ కార్యాలయంలో జమచేశారు. ఈ సందర్భంగా దాత కుటుంబానికి ఆలయ సీనియర్ అసిస్టెంట్ మద్దాల శ్రీను విరాళం బాండ్ పత్రాన్ని అందించారు.

ఆరోగ్య సమాజానికి కృషి చేయాలి

కాళ్ల: ఆరోగ్యవంతమైన సమాజం కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ఆకివీడు ఐసీడీఎస్ సీడీపీఓ వాణీవిజయరత్నం అన్నారు. ‘పోషణ్ మాహ్’ మాసోత్సవాల్లో భాగంగా మండల కేంద్రం కాళ్లలో అంగన్వాడీ కార్యకర్తలు, గర్భిణులు, బాలింతలతో బుధవారం ప్రత్యేక సమావేశాన్ని నిర్వహించి అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పౌష్టికాహార లోపం నివారణకు ఐసీడీఎస్ ద్వారా ప్రభుత్వం ‘పోషణ్ మహాన్ మాసోత్సవాలకు శ్రీకారం చుట్టిందన్నారు. కార్యక్రమంలో పీహెచ్‌సీ డాక్టర్ గులాబ్ రాజ్ కుమార్, ఈవోపీఆర్డీ భాస్కరరావు, ఐసీడీఎస్ సూపర్‌వైజర్ సీహెచ్ హేమలత, సూర్య కుమారి, ఎంఈఓ 2 జి.కనకరాజు, అంగన్వాడీ కార్యకర్తలు బేబీ, రూన్సీ, లక్ష్మి పాల్గొన్నారు.

ఘనంగా ఏఎస్ రావు జయంతి

పాలకోడేరు: మోగల్లులోని శ్రీ అల్లూరి సీతారామరాజు జిల్లా పరిషత్ హైస్కూల్‌లో డాక్టర్ ఏఎస్ రావు 109వ జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి. ఈసీఐఎల్ ఆఫీసర్స్ అసోసియేషన్ మాజీ అధ్యక్షుడు, రిటైర్డ్ డిప్యూటీ జనరల్ మేనేజర్ విశ్వనాథ జగదీష్, ఈసీఐఎల్ సీనియర్ మేనేజర్ బీవీఎస్ఎన్ ప్రసాద్, ఎస్.వెంకటరావులు ఏఎస్ రావు సేవలను కొనియాడారు. తల్లిదండ్రుల కమిటీ చైర్మన్ చిగురుపాటి జయంతి మాణిక్యాలరావు, డాక్టర్ శివశంకర్, డాక్టర్ పి.ప్రతాప్ వర్మ, ఎస్.వెంకటరావు, ఇన్‌చార్జి ప్రధానోపాధ్యాయులు కానూరి వెంకటబాబు పాల్గొన్నారు.

ప్రమాణ స్వీకార ఏర్పాట్ల పరిశీలన

ఉండి: నూతనంగా ఏర్పడిన ఉండి వ్యవసాయ మార్కెట్ యార్డు కమిటీ ప్రమాణ స్వీకార ఏర్పాట్లను బుధవారం డీసీసీబీ చైర్మన్ పీవీఎల్ నర్సింహరాజు పరిశీలించారు. ఉండి వ్యవసాయ మార్కెట్ యార్డు నూతన కమిటీ 24వ తేదీ ఆదివారం కొలువుదీరనున్నది. కార్యక్రమంలో ఉండి సర్పంచ్ కమతం సౌజన్య బెనర్జీ, ఉప సర్పంచ్ గొట్టుముక్కల కళ్యాణ్‌వర్మ, పాల్గొన్నారు.

చిత్రలేఖనలో జానకీరామ్‌కు ప్రథమ స్థానం

ఆకివీడు: ఆజాదీ హింద్ ఉత్సవాల్లో భాగంగా విద్యార్థుల్లో దేశభక్తి భావం పెంపొందించేలా చిత్రలేఖన పోటీల్ని రక్షణ శాఖ ఆన్‌లైన్‌లో ఏర్పాటు చేసినట్లు ఈస్టుపాలెం ఎంపీపీ స్కూల్ హెచ్ఎం ఓబులరెడ్డి రామచంద్రారెడ్డి బుధవారం చెప్పారు. తమ పాఠశాలలో నిర్వహించిన పోటీల్లో సుభాస్ చంద్రబోస్ చిత్రలేఖనకు ప్రథమ స్థానాన్ను 4వ తరగతి విద్యార్థి వర్థినేని జానకీరామ్ కైవసం చేసుకున్నాడని చెప్పారు.

జగనన్న సురక్షతో సంపూర్ణ ఆరోగ్యం

వీరవాసరం: ప్రజలకు సంపూర్ణ ఆరోగ్యాన్ని అందించేందుకు ప్రభుత్వం మరో అడుగు ముందుకు వేసింది. రాష్ట్ర వ్యాప్తంగా అమలు చేస్తున్న జగనన్న ఆరోగ్య సురక్ష ఇంటింటి సర్వేలో భాగంగా నియోజకవర్గంలో వీరవాసరం మండలం ఆరోగ్య సర్వే పెద్ద ఎత్తున నిర్వహిస్తున్నారు. ఇంటింటి సర్వేలో నిర్ధారణ ఆధారంగా జగనన్న ఆరోగ్య సురక్ష క్యాంపులో వైద్య సూచనలు, వైద్య సేవలు ప్రజలకు అందేలా కృషి చేస్తున్నారు. వైద్య ఆరోగ్య శాఖ ద్వారా ‘జగనన్న ఆరోగ్య సురక్ష’ పేరిట ప్రతి గడపకు ఆరోగ్య సేవలు అందించడానికి రాష్ట్ర ప్రభుత్వ శ్రీకారం చుట్టుందని అధికారులు పేర్కొంటున్నారు. ఇంటింటికీ ఆరోగ్య సిబ్బంది వెళ్లి వారి ఆరోగ్య పరిస్థితి తెలుసుకుంటారని, అక్కడే కావాల్సిన పరీక్షలు చేస్తారు. ఆ తర్వాత ప్రత్యేకంగా

వేగంగా ఇంటింటి సర్వే

హెల్త్ క్యాంపులు పెట్టి అవసరమైన వారికి కళ్లజోళ్లు, వినికిడి యంత్రాలు, తదితర పనిముట్లను, మందులు అందిస్తారు. గతంలో హెల్త్ సర్వే పేరిట ఫోన్ ద్వారా లేదా నేరుగా వలంటీరు వెళ్లి వారి ఆరోగ్య సమస్యలు ఆరా తీసేవారు. ఇప్పుడు నేరుగా ఏఎన్ఎం, ఆశా వర్కరు, వలంటీరు ముగ్గురు కలిసి ప్రతి ఇంటికి వెళ్లి, ఇంట్లోనే వైద్య పరీక్షలు నిర్వహిస్తున్నారు. ఇప్పటి వరకు గుర్తించని సమస్యలు ఉంటే గుర్తించి వారికి చెప్పి ఆస్పత్రులకు రిఫర్ చేస్తారని వెంటనే కొన్ని మందులు కూడా ఇస్తారు. ఆ తర్వాత నిర్వహించే హెల్త్ క్యాంప్ లో స్పెషలిస్ట్ డాక్టర్లు వారిని పరీక్షిస్తారు. అవసరమైన వైద్య పరీక్షలు, వైద్య సేవలు అందించి మందులు అందిస్తారు



జగనన్న ఆరోగ్య సురక్ష ఇంటింటి సర్వే చేస్తున్న వైద్యారోగ్య సిబ్బంది

ప్రజారోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ



ప్రజల ఆరోగ్యం పట్ల ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ వహిస్తున్నారు. ఇంటింటికీ తిరిగి వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేయడం మంచి విషయం. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి, భీమవరం ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్ ప్రజా సమస్యలపై దృష్టి సారించి చర్యలు తీసుకోవడం అభినందనీయం.

– కోడే వరలక్ష్మి, ఉత్తరపాలెం సర్పంచ్

ప్రతి ఒక్కరూ వినియోగించుకోవాలి



ప్రభుత్వం అందజేస్తున్న జగనన్న ఆరోగ్య సురక్ష పథకాన్ని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలి. ప్రతి ఇంటింటికి సర్వే చేసి, వైద్య పరీక్షలు నిర్వహించి, అనంతరం ఉచితంగా మందులు అందజేస్తాం. ఉచిత మెగా హెల్త్ క్యాంప్ నిర్వహణ సమయంలో మేజర్ వ్యాధులకు వైద్య చికిత్సలు అందజేస్తారు. మండల వ్యాప్తంగా గ్రామ గ్రామాన హెల్త్ క్యాంపులు నిర్వహిస్తాం.

– సత్యనారాయణ రాజు, పీహెచ్‌సీ వైద్యుడు

గ్రామాల్లో ఇంటింటికి సర్వే



గ్రామాల్లో ఇంటింటికి తిరిగి షుగర్, బీపీ, జ్వరాలలపై సర్వే నిర్వహిస్తారు. సర్వేలో సబ్ సెంటర్ వైద్యులతో పాటు ఏఎన్ఎం, ఆశ కార్యకర్తలు, వలంటీరు కలిసి వివరాలు సేకరిస్తారు. సర్వే పూర్తయిన అనంతరం గ్రామంలో నిర్వహించే మెగా ఉచిత వైద్య శిబిరంలో మేజర్ వ్యాధులుకు చికిత్సలు అందిస్తారు.

– పాలా లీల, సబ్ సెంటర్ వైద్యులు, రాయకుదురు

రైతు మేలుకే పంట నమోదు



పొలంబడి నిర్వహిస్తున్న ఏడీఏ శ్రీనివాస్, ఏఓ సంధ్య

ఉండి: రైతుల సంక్షేమం కోసమే రాష్ట్ర ప్రభుత్వం పంట నమోదు(ఈ క్రాప్) కార్యక్రమాన్ని నిర్వహిస్తోందని సహాయ వ్యవసాయ సంచాలకులు(ఏడీఏ) కేఎస్ఎస్ శ్రీనివాస్ అన్నారు. బుధవారం ఉండిలో మండల వ్యవసాయాధికారి బి.సంధ్య ఆధ్వర్యంలో డాక్టర్ వైఎస్సార్ పొలంబడి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఏడీఏ రైతులతో మాట్లాడుతూ పంట నమోదు ప్రక్రియ తప్పనిసరి అని అన్నారు. రైతులంతా విధిగా పంట నమోదు చేసుకోవాలని సూచించారు. ప్రభుత్వ పథకాలకు అర్హులుగా ఉండాలంటే పంట నమోదు చేయించాల్సిందేనని అన్నారు. అలాగే సొంత భూమి కలిగిన రైతులు, కౌలు రైతులు కొందరు పంట నమోదు కార్యక్రమాన్ని చేయించడం లేదని అటువంటి వారికి రైతు భరోసా, ఇన్సూరెన్స్, ఇన్‌పుట్ సబ్సిడీ వంటివి వచ్చే అవకాశం లేదన్నారు. కార్యక్రమంలో రైతు భరోసా సిబ్బంది, పలువురు రైతులు పాల్గొన్నారు.

తాగునీటి సమస్య పరిష్కారమే లక్ష్యం



31వ వార్డులో పైపులైన్ పనులకు శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్



22వ వార్డులో అన్నదాన ప్రసాదం వడ్డిస్తున్న ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్

భీమవరం(ప్రకాశం చౌక్): తాగునీటి సమస్య లేకుండా పుష్కలంగా తాగునీరు అందించడమే లక్ష్యంగా పట్టణంలో మంచినీటి సరఫరా పనులు చేస్తున్నామని ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్ అన్నారు. బుధవారం పట్టణంలో 5వ వార్డు నర్సయ్య అగ్రహారంలో 12 లక్షల లీటర్ల రిజర్వాయర్‌కు సంబంధించి రూ.60 లక్షలతో చేపట్టిన పైపులైను పనులకు, అలాగే 31వ వార్డు బీసీ కాలనీలోని 10 లక్షల లీటర్లు రిజర్వాయర్‌కు సంబంధించి రూ.1.20 కోట్లుతో చేపట్టిన పైపులైన్ పనులకు ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్ శంకుస్థాపన పూజలు నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ అమృత పథకం

ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్

లో నిర్మించిన ఈ రెండు రిజర్వాయర్‌ల నుంచి మంచినీటి సరఫరా చేయడం కోసం మున్సిపల్ 15వ ఆర్థిక సంఘం నిధులు రూ.1.80 కోట్లతో పైపులైన్లు నిర్మాణం చేస్తుందన్నారు. కార్యక్రమంలో కీ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ అధినేత కేవీఎస్ నరసింహవర్మ, మున్సిపల్ కమిషనర్ ఎం.శ్యామల, ఎంఈ త్రినాధరావు, డీఈ విజయ్, ఏఎంసీ చైర్మన్ కొటిపల్లి బాబు, ఏపీ క్రిస్టియన్ మైనార్టీ సెల్ అధ్యక్షులు మేడిద జాన్సన్, కామన నాగేశ్వరరావు, తిరుమాని ఏడుకొండలు, తోట భోగయ్య, ఏఎస్‌రాజు, అల్లూరిరాజేష్, నాగవల్లి, గాదిరాజు తాతారాజు, మానేపల్లి నాగేశ్వరరావు, పాల్గొన్నారు.

అన్నప్రసాద వితరణ అభినందనీయం

భక్తులకు అన్నప్రసాదం వితరణ చేయడం అభినందనీయమని ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్ అన్నారు. బుధవారం 22 వార్డులో నిర్వహిస్తున్న వినాయక చవితి మహోత్సవాల్లో భాగంగా ఏర్పాటు చేసిన అన్నసమారాధనను ఆయన ప్రారంభించి భక్తులకు వడ్డించారు. కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ కొటిపల్లి బాబు,తోట భోగయ్య, తిరుమాని ఏడుకొండలు, చెల్లబోయిన సూర్యప్రకాష్, బొగ్గ జయరామ్, తాడి వెంకటేశ్వరరావు, జట్లు రాంబాబు పాల్గొన్నారు.

అంబేడ్కర్‌ను ఆదర్శంగా తీసుకోవాలి

పాలకోడేరు: ప్రతి విద్యార్థి డాక్టర్ బీఆర్ అంబేడ్కర్‌ను ఆదర్శంగా తీసుకుని అత్యున్నస్థాయికి ఎదగాలని, విద్యార్థులకు అందించిన డైరీని ప్రతిరోజు హోంవర్క్ ఇంటి దగ్గర తల్లిదండ్రులు చూసేలా ఉపాధ్యాయులు పర్యవేక్షించాలని, ఫలితాల్లో స్కూల్ జిల్లాలోనే మొదటి స్థానంలో నిలవాలని ఎస్సీ, ఎస్టీ విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ జిల్లా సభ్యుడు పొన్నమండ బాలకృష్ణ విద్యార్థులకు ఉద్బోధించారు. బుధవారం గొరగనమూడిలోని శ్రీ జ్ఞానానంద జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 150 మంది విద్యార్థులకు స్కూల్ డైరీ లను పంపిణీ చేశారు. అనంతరం డీఈఓ వెంకటరమణను గ్రామ సర్పంచ్ గొట్టుముక్కల శివాజీరాజు, విద్యా కమిటీ చైర్మన్ పొన్నమండ బాలకృష్ణ, మాజీ సర్పంచ్ చెల్లబోయిన పాపారావు సన్మానించారు. స్కూల్ ప్రధానోపాధ్యాయిని శ్రీదేవి అధ్యక్షత వహించగా,



డీఈఓ వెంకట రమణను సత్కరిస్తున్న ఉపాధ్యాయులు

కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ గృహసారథులు మన్నే మహంకాళి వరప్రసాద్, దిడ్ల రవి, పార్టీ మండల ప్రధాన కార్యదర్శి పంపన రామకృష్ణ, బీజేపీ దళిత మోర్చా జిల్లా అధ్యక్షుడు ఇంజేటి వెంకటేశ్వర్లు, ఉపాధ్యాయులు, సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

పల్లె ప్రజల ఆరోగ్యానికి ప్రాధాన్యం

ఆకివీడు: పల్లె ప్రజల ఆరోగ్యానికి ఉచిత వైద్య శిబిరాలు ఆసరాగా ఉంటున్నాయని వైఎస్సార్ సీపీ నాయకుడు, చెరుకుమిల్లి సర్పంచ్ నందమూరి ప్రకాశం అన్నారు. గ్రామంలోని సీఎస్ఆర్ చర్చిలో ఆకివీడు స్టార్ ఆఫ్ హోప్ ఆసుపత్రి ఆధ్వర్యాన సర్పంచ్ ప్రకాశం సహకారంతో మెగా వైద్య శిబిరం నిర్వహించారు. శిబిరాన్ని ప్రారంభించిన ఆయన గ్రామీణ ప్రజల వైద్యానికి ప్రభుత్వం అధిక ప్రాధాన్యతనిస్తుందని చెప్పారు. 104, ఫ్యామిలీ డాక్టర్, ఇంటింటికీ ఏఎన్ఎంల పర్యవేక్షణ, జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాలతో ప్రజల ఆరోగ్య పరిస్థితులు మెరుగు పడుతున్నాయని చెప్పారు. మండల వ్యవసాయ సలహా కమిటీ సభ్యులు ఎరిచర్ల సాంబర్లిన్ మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతంలోని వృద్ధులు, దివ్యాంగులకు ఉచిత వైద్య శిబిరాలు ఎంతగానో ఉపయోగపడతాయని చెప్పారు. ఆకివీడులో ప్రసిద్ధ జానకమ్మ ఆసుపత్రి వైద్యులు ఉచిత



రోగులను పరీక్షిస్తున్న వైద్యులు

సేవలు, మందులు అందజేయడం అభినందనీయమన్నారు. శిబిరంలో 160 మందికి వైద్య పరీక్షలు, కంటి పరీక్షలు నిర్వహించి మందులు, కళ్లజోళ్లు ఉచితంగా అందజేశారు. కార్యక్రమంలో డాక్టర్ కీర్తి మెర్సీ, కమల ప్రసాద్, పాస్టర్ జయపూర్ణ, జాలీ, రత్న భూషణం, ఏసోబు, సాంసన్, సంఘస్తులు పాల్గొన్నారు.

జగనన్న పాలనలో ప్రతి పేదవాడికి ఇంటి స్థలం

కాళ్ల: రాష్ట్రంలో ప్రతి పేదవాడికి ఇంటి స్థలం అందిస్తున్న ఘనత సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికే దక్కుతుందని డీసీసీబీ చైర్మన్ పీవీఎల్ నర్సింహరాజు అన్నారు. మండలంలోని దొడ్డనపూడి గ్రామంలో కొత్తగా మంజూరైన 33 పింఛన్లు, 45 ఇళ్ల పట్టాలను ఆయన ముఖ్యఅతిథిగా విచ్చేసి లబ్ధిదారులకు పంపిణీ చేశారు. సంక్షేమ పథకాలన్నీ మహిళల పేరున అందజేస్తూ మహిళలకు కుటుంబంలో ప్రత్యేక స్థానం కల్పించారన్నారు. ఇన్ని సంక్షేమ పథకాలు అందిస్తున్న వైఎస్ జగన్మోహన్‌రెడ్డికి అండగా నిలవాలని కోరారు. అందరి భవిష్యత్తు బాగుండాలంటే వైఎస్ జగన్మోహన్‌రెడ్డిని మరోసారి ముఖ్యమంత్రిని చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ పచ్చిగోళ్ళ సోమేశ్వరరావు, ఎంపీపీ పెనుమత్స విశ్వనాథరాజు, గుండా సాయి, కొల్లి రామకృష్ణ, చెన్నంశెట్టి దేవి ప్రసాద్, పార్టీ నాయకులు పాల్గొన్నారు.



దొడ్డనపూడిలో కొత్తగా మంజూరైన పింఛన్లు, ఇళ్ల పట్టాలను పంపిణీ చేస్తున్న పీవీఎల్

పౌష్టికాహారంతోనే ఆరోగ్యం



గొల్లవానితిప్పలో పౌష్టికాహారంపై అవగాహన కల్పిస్తున్న దృశ్యం

భీమవరం అర్బన్: గర్భిణులు, బాలింతలు విధిగా పౌష్టికాహారం తీసుకోవడంతో తల్లీబిడ్డలు ఆరోగ్యంగా ఉండవచ్చని అంగన్‌వాడీ సూపర్ వైజర్ డి.అనిల కుమారి అన్నారు. మండలంలోని గొల్లవానితిప్ప గ్రామంలో అంగన్‌వాడీ కేంద్రంలో బుధవారం పౌష్టికాహార మాసోత్సవాల కార్యక్రమంలో భాగంగా పౌష్టికాహారంపై బాలింతలు, గర్భిణులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా సూపర్‌వైజర్ డి.అనిల కుమారి మాట్లాడుతూ గర్భిణులు బాలింతలు ప్రభుత్వం అందించే పౌష్టికాహారం తీసుకుంటూ క్రమం తప్పకుండా వ్యాయామం చేయాలని సూచించారు. కార్యక్రమంలో అంగన్‌వాడీ సిబ్బంది టీఎల్ఎం తాయారు, ఎంసీ రావమ్మ, కె.రామలక్ష్మి, జి.దేవమ్మ, టి.ఆదిలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్ర ఉత్తమ అధ్యాపకుల కు సన్మానం

సాక్షి, భీమవరం: ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం నుండి ఉత్తమ అధ్యాపకులుగా అవార్డు పొందిన డీఎన్నార్ కళాశాల గణిత శాస్త్ర విభాగ అధ్యాపకురాలు డాక్టర్ బి.జ్యోతి, ఎకనామిక్స్ విభాగ అధ్యాపకులు డాక్టర్ ఏవీ నాగవర్మ లను కళాశాల టీచింగ్, నాన్ టీచింగ్ స్టాఫ్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఘనంగా సత్కరించారు. కళాశాల వైస్ ప్రిన్సిపాల్ సీహెచ్ జె.సోమరాజు అధ్యక్షతన నిర్వహించిన కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా హాజరైన కళాశాల పాలక వర్గ ఉపాధ్యక్షుడు జి.పాండురంగ రాజు మాట్లాడుతూ అధ్యాపకుల సేవలను కొనియాడారు. కార్యక్రమంలోడాక్టర్ ఎన్.విజయ కుమార్, కె. రామకృష్ణంరాజు, పి.రామకృష్ణంరాజు, కేవీఎస్ఆర్ నారాయణ, డాక్టర్ ఎ.కృష్ణ మోహన్ తదితరులు పాల్గొన్నారు.



రాష్ట్ర ఉత్తమ అవార్డులుపొందిన అధ్యాపకులు నాగవర్మ, జ్యోతిలను సన్మానిస్తున్న దృశ్యం

ఆకట్టుకుంటున్న రాయల్ క్రాఫ్ట్స్ బజార్

సాక్షి, భీమవరం: కళాకారులు తయారు చేసిన కళాత్మక వస్తువులు కొనుగోలు చేసి చేనేత వస్త్రాలు, హస్త కళలను ప్రోత్సహించాలని మేనేజర్ వై.వెంకటేశ్వరరెడ్డి అన్నారు. జువ్వలపాలెం రోడ్లో నటరాజ్ థియేటర్ పక్క గ్రౌండ్లో ఏర్పాటు చేసిన రాయల్ క్రాఫ్ట్ బజార్ ఎగ్జిబిషన్లో కళాకారులు రూపొందించిన కలంకారీ శారీస్, కలంకారీ వస్త్రాలు, గాజులు, డ్రెస్ మెటీరియల్స్, ఖాదీ షర్టులు, జైపురి బెడ్ షీట్స్, పానిపట్ సోఫా కవర్స్, మైసూర్ పెయింటింగ్స్, టెరికోటా ఐటమ్స్, నాగాలాండ్ డ్రై ఫ్లవర్స్, 1 గ్రామ్ గోల్డ్ జ్యూయలరీ, లేడీస్ డ్రెస్ మెటీరియల్స్, ఢిల్లీ రెడీమేడ్ గార్మెంట్స్, లేడీస్ చెప్పల్స్, బెంగాలి శారీస్, సహరన్పూర్ ఫర్నీచర్, లేడీస్ టాప్స్ – స్కర్ట్స్, హైదరాబాద్ పెరల్స్, శారీస్, ఫిరోజాబాద్ క్లాస్–గిఫ్ట్ ఐటమ్స్ లభిస్తాయని తెలిపారు. ఉదయం 11 గంటల నుంచి రాత్రి 9 గంటల వరకు నిర్వహిస్తున్నామని ఎర్కొన్నారు. ఎంట్రీ ఉచితమని, సెలవు రోజుల్లో అమ్మకాలు ఉంటాయని మేనేజర్ వై.వెంకటేశ్వరరెడ్డి తెలిపారు.



రాయల్ క్రాఫ్ట్స్ బజార్‌లో ఆభరణాలను తిలకిస్తున్న కొనుగోలుదారులు

పంచాయతీ కార్యదర్శిపై విచారణ

పాలకోడేరు: మోగల్లు పంచాయతీ కార్యదర్శి కనుమూరి వెంకటరాజుపై కె.శ్యామ్‌కుమార్, గ్రామస్తులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు బుధవారం పంచాయతీరాజ్ గ్రామాభివృద్ధి విస్తరణాధికారి కాకర్లమూడి నాగేంద్ర కుమార్ విచారణ నిర్వహించారు. గతంలో వార్డు మెంబర్లు పంచాయతీ కార్యదర్శి అవినీతికి పాల్పడుతున్నారని ఇచ్చిన ఫిర్యాదుపై ఏప్రిల్ 11వ తేదీన ఈవోపీఆర్డీ రెడ్డయ్య విచారణ చేయడం రుజువుపరచడం, ఆ నివేదిక ఎంపీడీవో డీపీవోకు నివేదించినా ఇంతవరకు చర్యలు లేవని, వెంటనే చర్యలు తీసుకోవాలని తదితర ఆరోపణలతో జిల్లా కలెక్టర్‌కు ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఈ విచారణ చేశారు. నివేదికను ఉన్నతాధికారులకు నివేదిస్తానని కాకర్లమూడి కుమార్ తెలిపారు.

భక్తిశ్రద్ధలతో గణేష్ నిమజ్జనం

కాళ్ల: గణపతి నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా బుధవారం మండలంలోని పలు గ్రామాల్లో విగ్రహాల నిమజ్జనం అట్టహాసంగా నిర్వహించారు. విచిత్ర వేషధారణలు, తీన్మార్ వాయిద్యాల మధ్య స్వామివారి ఊరేగింపు వైభవంగా జరిగింది. ప్రధానంగా కాళ్ళ గ్రామంలోని లంకరోడ్డు సెంటర్, సీసలి, బొండాడ, జువ్వలపాలెం, దొడ్డనపూడి ప్రధాన సెంటర్లలో ఏర్పాటు చేసిన స్వామివారి విగ్రహాలను మేళతాళాల మధ్య ఊరేగించారు. పలు గ్రామాల్లో అన్నసమారాధనలు నిర్వహించారు.

జయ రామకృష్ణంరాజు దంపతుల పూజలు

పెద అమిరం గ్రామంలో ఏర్పాటు చేసిన గణనాధునికి కోపల్లె సొసైటీ అధ్యక్షుడు వేగేశ్న జయ రామకృష్ణంరాజు దంపతులు ప్రత్యేక పూజలు చేశారు.

ఉండిలో..

ఉండి: మండలంలో వినాయకుడి విగ్రహాల నిమజ్జనాలు ఘనంగా ప్రారంభమైయ్యాయి. బుధవారం ఉండి, ఎన్నార్పీ అగ్రహారం తదితర గ్రామాల్లో గణనాధుని విగ్రహాల నిమజ్జనాలను ప్రారంభించారు. బాణసంచా, తీన్మార్, డీజే సౌండ్స్‌తో భారీ ఎత్తున ఊరేగింపు నిర్వహించారు. ఈ సందర్భంగా భక్తులు స్వామివారికి హారతులు పట్టారు. అనంతరం స్వామివారిని నిమజ్జనం చేశారు. ఆయా కార్యక్రమాల్లో భక్తులు, యువత పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



ఉండి ఎన్నార్పీ అగ్రహారంలో గణనాధుని విగ్రహాన్ని నిమజ్జనానికి తరలిస్తున్న దృశ్యం

వైభవంగా గణప ఉత్సవాలు

ఆకివీడు: వినాయక చవితి ఉత్సవాలు మూడో రోజూ వివిధ గ్రామాల్లో, పట్టణంలో వైభవోపేతంగా జరిగాయి. మండలంలోని చెరుకుమిల్లి, అయిభీమవరం, కుప్పపూడి, అజ్జమూరు, దుంపగడప, ఆకివీడు, పెదకాపవరం, చిన కాపవరం, సిద్ధాపురం గ్రామాల్లో ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన ఉత్సవ పందిళ్ళలో స్వామికి అంగరంగ వైభవంగా పూజలు చేశారు. వరి దుబ్బులతో పూజలు చేసి పాడి పంటలు వృద్ధి చెందాలని చెరుకుమిల్లి గ్రామంలోని భక్తులు వేడుకున్నారు. స్థానిక నగర పంచాయతీలోని శ్రీనగర్ కాలనీ ప్రాంతంలో ఏర్పాటు చేసిన వినాయక విగ్రహానికి మూడు రోజులు పూజలనంతరం బుధవారం ఊరేగింపుగా తీసుకువెళ్లి వెంకయ్య వయ్యేరు పంట కాల్వలో నిమజ్జనం చేశారు.